



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# గుంటూరు పల్నాడు

గురువారం 12 జూన్ 2025 - పేజీలు 8




ఉమ్మడి గుంటూరు జిల్లాలో అన్ని నియోజకవర్గాలు బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరికొత్త వ్యూహానికి తెరదీశారు. ప్రతి నియోజకవర్గంలో 2047 విజన్ యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించడంతోపాటు ఇకనుంచి ఎమ్మెల్యేలందరూ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ యాక్షన్ ప్లాన్ రెడీ అవుతున్నట్లు సమాచారం. ఈ యాక్షన్ ప్లాన్ కు ముందు చంద్రబాబు నాయుడు తనదైన పంథాలో ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయడంతో పాటు, కాస్త కటువుగా హెచ్చరించారు. ప్రజల్లోకి వెళ్ళండి... సమస్యలు చూడండి.. అభివృద్ధిపై దృష్టి పెట్టండి.. తెదేపా పటిష్టతకు నాతోపాటు కృషి చేయండి... లేదంటే వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోతారు... సరిగా పనిచేయని వారికి ఈసారి టికెట్లు ఉండవు.. అని స్పష్టంగా చెప్పారు. తెదేపా నేతృత్వంలో జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. అయితే ఈ ఏడాదిలోని కొంతమంది ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు తెదేపా అధిష్టాన వర్గం గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని సర్వేలు కూడా ఆ పార్టీ చేయించింది. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటుకురూ.10 లక్షలు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇక ఈ కార్యాలయంలో ఎమ్మెల్యేలతో పాటు జిల్లా స్థాయిలో వివిధ డిపార్ట్మెంట్లో ఉన్న కీలక అధికారులు కూడా. అందుబాటులో ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. చంద్రబాబు వ్యూహాత్మకంగా తీసుకున్న ఈ నిర్ణయం ఎంతవరకు సఫలమవుతుందో వేచి చూడాలి...

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



## ఎమ్మెల్యేల కోసం బాబు

# భారీ యాక్షన్ ప్లాన్..!

టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఈ నెల 12తో ఏడాది పూర్తి అవుతోంది. ఈ నేపథ్యంలో కూటమి సారధి ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ యాక్షన్ ప్లాన్ రెడీ చేశారు. మొత్తం ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న 17 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రత్యేక ఆఫీసులను ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధం చేశారు. ఇక్కడ స్వర్ణాంధ్ర విజన్ యూనిట్లను చంద్రబాబు ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ ప్రతీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో ప్రధాని కార్యాలయంలో ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. వాటిని నోడల్ కేంద్రంగా మార్చేందుకు అధికారులతో పాటు నిపుణులు కూడా నిరంతరం ఆ ఆఫీసులలో అందుబాటులో ఉంటారు అని ప్రకటించారు. దీనివల్ల నియోజకవర్గాల్లో ఎప్పుడు ఏం జరుగుతోంది, ఎలాంటి ఫిర్యాదులు అందుతున్నాయి. పార్టీ ఆఫీసుకి ఎమ్మెల్యేలు వస్తున్నారా లేదా..

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో నియోజకవర్గ హెడ్ క్వార్టర్లో కార్యాలయాలు
- కార్యాలయంలో. వసతుల కల్పనకు రూ. 10 లక్షలు ఇవ్వాలని నిర్ణయం
- 2047 విజన్ యాక్షన్ ప్లాన్ ఇక్కడి నుంచే ప్రారంభం
- ఎమ్మెల్యే, అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు

కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారా లేదా.. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎమ్మెల్యేలు, అధికారులు పర్యటిస్తున్నది లేనిది తెలుసుకోవడానికి ఈ భారీ యాక్షన్ ప్లాన్ ఉపయోగపడుతుందని చంద్రబాబు భావిస్తున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో దీర్ఘకాలిక

మిగతా 3వ పేజీలో

## అమరావతి రాజధానిలో కొత్తగా...

# ఆర్టీసీ డిపోలు.. బస్టాండ్‌లు.. టెర్మినల్స్ నిర్మాణం..!

అమరావతి రాజధాని పరిధిలో 9 నగరాల్లో బస్టాండ్లు, బస్ డిపోలు టెర్మినల్స్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. ఇందుకోసం 165 ఎకరాల భూమి కావాలని కోరుతూ సిఆర్‌డిఏకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. ఈ బస్టాండ్‌లో అది నాతనమైన వసతులతో పాటు ప్రయాణికుల రద్దీని తట్టుకునేలా ఉంటాయని చెబుతున్నారు. విజయవాడ, గుంటూరు వంటి నగరాలకు భవిష్యత్తులో దూరప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రయాణికులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతోపాటు మూడు ఇంటర్ చేంజ్ టెర్మినల్స్ ను కూడా ఏర్పాటు చేయబోతున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు కూడా సిద్ధమయ్యాయి. బస్టాండ్ కు.5 ఎకరాలు, డిపోకు 5 ఎకరాలు కేటాయించే అవకాశం ఉంది.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



## యర్రబాలెంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి

- ట్రాక్టర్లతో మేళతాళాలు, కోలాటాల నడుమ ఊరేగింపు
- విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రైతన్నలు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో బుధవారం ఏరువాక పౌర్ణమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వినాయకుని ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతన్నలు ట్రాక్టర్లను రంగు రంగుల పూలతో శోభాయమానంగా అలంకరించి పుర వీధుల్లో మేళతాళాలు, కోలాట నృత్యాల నడుమ వినాయకుని ఆలయం వరకూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ట్రాక్టర్లతో పంట పొలాలకు చేరుకుని దుక్కి దున్ని వ్యవసాయ పనులను లాంఛనంగా ప్రారంభించారు. కాగా ట్రాక్టర్ల ఊరేగింపులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చిత్రపటాలతో యువత సందడి చేశారు.

## కాసు కుటుంబంపై వంకాయలకి రాజకీయ సత్సంబంధాలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** కాసు కుటుంబంతో వంకాయలవారికి సంవత్సరాల తరబడి ఎంతో అనుబంధం ఉంది దివంగత పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంకాయల లక్ష్మీనారాయణ హాయంలోనే మాజీ ముఖ్యమంత్రికాసు బ్రహ్మానంద రెడ్డి తో అలాగే మాజీ రాష్ట్ర మంత్రి కాసు కృష్ణారెడ్డి తో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డితో ఎనలేని అనుబంధం ఉండేది అందుకు నిదర్శనంగానే వంకాయల వారసుడు పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వైసిపి యూత్ లీడర్ వంకాయల రమేష్ తండ్రికి తగ్గ తనయుడిగా కాసు వారి కుటుంబానికి తాను కూడా సేవ చేయాలనే దృక్పథంతో మండల కేంద్రమైన మాచవరం బస్టాండ్ సెంటర్లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి విగ్రహానికి మరమ్మత్తులు నిర్వహించి నూతన రంగులను వేయించారు కాసు కుటుంబానికి వంకాయల కుటుంబం ఎంతో అండగా ఉంటుందని ఈ నిదర్శనమే అర్థమవుతుంది ఈ సందర్భంగా పలువురు వంకాయలు రమేష్ ను అభినందించారు.

## విద్యార్థులు, తల్లుల వివరాలు హౌస్ ఓల్డ్ డేటాలో నమోదు చేసుకోండి. ఎంఈఓ

**మాచవరం , మేజర్ న్యూస్ :** ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం నగదును జమ చేయడం జరుగుతుందని మాచవరంమండల విద్యాశాఖ అధికారి లు శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్ లు తెలిపారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు ప్రభుత్వం తెలియజేసిన పలు విధానాలను అనుసరించాలన్నారు ఈ సందర్భంగా ఎంఈఓ 1 శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ 2 శ్రీధర్ లు మాట్లాడుతూ మీ గ్రామాల్లో దగ్గర్లో ఉన్న గ్రామ సచివాలయాలను సందర్శించి మీ ,మీ పిల్లల వివరాలు హౌస్ హెూల్డ్ డేటా నందు నమోదు చేశారో లేదో సరి చూసుకోవాలన్నారు ఒకవేళ నమోదు కాకపోతే వెంటనే మీ సచివాలయం కార్యదర్శి ద్వారా నమోదు చేసుకోవాలన్నారు హౌస్ హెూల్డ్ డేటా నందు నమోదు అయిన తదుపరి మీ ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాలి అన్నారు మీకు బ్యాంకు ఖాతా ఉందా లేదా ఉంటే ఆ బ్యాంకు ని సందర్శించి ఎన్ పి సి ఐ లింక్ అయినదో లేదో సమాచారాన్ని తెలుసుకోవాలి అన్నారు అలాగే 75% హాజరున్నవారికి తల్లికి వందనం పథకం వర్తిస్తుంది అన్నారు విద్యార్థులు తల్లిదండ్రులు గమనించి పైన తెలిపిన వివరాల ప్రకారం సరిచూసుకోవాలని , అలా చేస్తే ఖాతాల్లోకి తల్లికి వందనం నగదు జమ అవుతుందన్నారు.

# నాటుసారా తయారీ నేరం : ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్



**ఈపూరు మేజర్ న్యూస్ :** గుంటూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ డా.కె.శ్రీనివాసరావు గుంటూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం. రవి కుమార్ రెడ్డి, పల్నాడు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజు ఆఫీసర్ (డి.పి.ఈ.ఒ) శ్రీ.కె.మణికంఠ ఆదేశాల మేరకు నాటు సారాయి నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. నవోదయం 2.0 యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈపూర్ ప్రొహిబిషన్, ఎక్సైజు స్టేషన్ పరిధిలో బొల్లాపల్లి మండలంలో నాటు సారాయి అనుమానిత ప్రాంతాలలో రైడ్స్, రూట్ వాచ్ నిర్వహించారు. నవోదయం 2.0 లో భాగంగా బొల్లాపల్లి మండలం లోని బ్రిడ్జ్ తండా, బోడిపాలెం తండా, గండి గనుమల, ఇనామేడ తండా గ్రామాలను "నాటు సారాయి రహిత" గ్రామాలుగా ప్రకటించడానికి గ్రామకమిటీలు తీర్మానం చేశారు. ఈ క్రమంలో జిల్లా ఉన్నతాధికారులు జూన్ నెల 20 వ తేది వరకు యాక్షన్ ప్లాన్ కు షెడ్యూల్ ప్రకటించారు. ఇందుకు. ఆనుగుణంగా జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు బొల్లాపల్లి మండలంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ గ్రామాల్లో నాటు సారాకి సంబంధం వున్న నేరాల గురించి ఎలాంటి సమాచారం వున్నా ఆడాప్షన్ ఆఫీసర్స్ కు కానీ, గ్రామ కమిటీ లకు కానీ, ఈపూరు ప్రొహిబిషన్ ఎక్సైజు స్టేషన్‌లో వివరాలు చెప్పాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాలులో మద్యపానం చేయడం చట్ట రీత్యా నేరమని హెచ్చరించారు.

# వీధి వ్యాపారుల సంక్షేమానికి నగరపాలక సంస్థ కృషి : కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్**

గుంటూరు నగరంలోని వీధి వ్యాపారుల సంక్షేమానికి నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని, వెండింగ్ కమిటి ద్వారా త్వరలో నగరంలో స్ట్రీట్ వెండింగ్ జోన్ల గుర్తింపు జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నగర కమిషనర్ ఛైర్మన్‌గా స్ట్రీట్ వెండింగ్ కమిటి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వెండింగ్ కమిటీ గురువారం నుండి నగరంలో వీధి వ్యాపారుల కోసం గ్రీన్, ఎల్లో, రెడ్ జోన్ల ఏర్పాటుకు పరిశీలిస్తారన్నారు. ఇప్పటికే సచివాలయ కార్యదర్శుల ద్వారా వీధి వ్యాపారుల సమగ్ర సర్వే జరుగుతుందని, వారం రోజుల్లో జోన్ల ఏర్పాట్ల పై కమిటీ సూచనల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. వెండింగ్ కమిటీ లో వీధి వ్యాపారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉన్నారని, అందరికి ఆమోదయోగ్యంగా ప్రాంతాలను జోన్లగా ఏర్పాటు చేస్తామన్నారు. వెండింగ్ జోన్లకు అవసరమైన ప్రాంతాలలో అంగీకారం తెలిపిన ప్రైవేట్ స్థలాలను కూడా అద్దె ప్రాతిపదికన తీసుకుంటామన్నారు. వార్డ్ సచివాలయాల వారీగా స్ట్రీట్ వెండర్ల సర్వే జరుగుతుందని, ఇంకా ఎవరైనా సర్వేలో కవర్ కాకుంటే సచివాలయంలో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు, టి. వెంకట కృష్ణయ్య, సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్ఈ నాగ మల్లేశ్వర రావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, పిఓ రామారావు, వెండింగ్ కమిటి సభ్యులు, కార్పొరేటర్లు బొడ్డుపల్లి స్మిత పద్మజ, ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**నకరికల్లు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన నకరికల్లు లో పార్టీ ఆఫీసు నందు మీడియా సమావేశం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు హుస్సేన్బి మాట్లాడుతూ అమరావతి రాజధానిలో ఉన్న మహిళల పైన అనుచిత వాక్యాలు చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు సాక్షి టీవీ మేనేజ్మెంట్ వారిని కఠినంగా శిక్షించాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా ఈరోజు రాజధాని మహిళలకు అనుచిత వాక్యాలు చేసిన వారి పైన నిరసనగా ర్యాలీ నిర్వహించి వారి పైన కేసులు పెట్టడం జరుగుతుందని ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులు అనుబంధ సంస్థలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆవుల రాజు. ఆకుల వెంకటేశ్వర్లు. తిరుమల శెట్టి వెంకట్రావు. ఇల్ల నాగరాజు. ఇర్ల శ్రీహరి. సంగుల నాగేశ్వరావు. తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కౌలుదారులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ పథకంలో రూ. 20 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని రాష్ట్ర కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళగిరి ఆటో నగర్‌లోని సీసీఎల్ఏ కార్యాలయం వద్ద, వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి అనంతరం ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆల్ఫా హెూటల్ సెంటర్లో కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సభకు కృష్ణాజిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి పి రంగారావు అధ్యక్షత వహించారు. హరిబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయ కౌలు రైతుల మీదే ఆధారపడి వ్యవసాయం సాగు అవుతుందని అన్నారు. 70 శాతం భూములు కౌలు రైతులే సాగు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఎటువంటి సబ్సిడీలు లేక విత్తనాలకు ఎరువులకు పురుగుమందులకు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి వారే పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తున్నారని అన్నారు. అలాంటి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకుండా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం కౌలుదారుల గురించి పట్టించుకోలేదని, ఎన్నికలకు ముందు కూటమి నాయకులు కౌలుదారుల సమస్యలన్నీ పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు గాని అమలు చేయడం లేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ పెద్ద రైతులు అంతా వ్యవసాయం చేయకుండా వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు. వారి భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయ కార్మికులు వ్యవ సాయం చేస్తున్నారని తెలిపారు. వారి సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవ డంలేదని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు నిండినప్పటికీ వ్యవసాయ కార్మికుల స్థితిగతులు మారలేదని అన్నారు. వ్యవసాయం నుండి పెద్ద రైతులు తప్పుకోవడంతో వ్యవసాయ కార్మికులు కౌలు రైతులుగా మారి రాష్ట్రానికి ఆహార పంటలను పండించి ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, రైతులు సంఘటితంగా ఉండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం సీసీఎల్ఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం భూ పరిపాలన శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. అక్కడనుండి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. సీసీఎల్ఏ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో రైతులు మెడలకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న విధానాన్ని కౌలు రైతులు చూపించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన కౌలు రైతు సంఘం నాయకులు టి గోపాల్, ఎం రామాంజనేయులు, బాల రంగారావు, సీతారెడ్డి, నాగమల్లేశ్వరరావు, పాశం రామారావు, బి కోటేశ్వరి, వివిధ జిల్లాలకు చెందిన రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పివి ఆంజనేయులు, ఏ గోపాల్ రావు, కే కళ్యాణ్, ఈ మని అప్పారావు, కే శివ నాగేశ్వరరావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధానిలో కొత్తగా ఆర్టీసీ డిపోలు, బస్టాండ్‌లు, టెర్మినల్స్ నిర్మాణం..!

- 165 ఎకరాల భూమి కావాలని సి ఆర్ డి ఏ ను కోరిన ప్రభుత్వం
- 9 నగరాల్లో బస్టాండ్లు, డిపోల నిర్మాణానికి ప్రతిపాదన
- అమరావతిలో 9 నగరాలు ప్లాన్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఆర్టీసీ బస్టాండ్లు, డిపోలు, టెర్మినల్స్ నిర్మాణానికి 165 ఎకరాల భూమిని కేటాయించాలని సీఆర్డీఏను కోరింది. భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తొమ్మిది నగరాల్లో బస్టాండ్లు, డిపోలు నిర్మించాలని యోచిస్తోంది. విజయవాడ, గుంటూరు వంటి నగరాలకు రాకపోకలతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం మూడు ఇంటర్‌ఛేంజ్ టెర్మినల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు.

**ఏపీఎస్ఆర్టీసీ కీలకమైన ప్రతిపాదనలు**
**కొత్తగా బస్టాండ్‌లు, టెర్మినల్స్, డిపోలు**

165 ఎకరాలు కావాలని ప్రతిపాదనలు చేశారు. ఇందుకోసం ఆర్టీసీ 165 ఎకరాలు కోరింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాలపై ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. ఇప్పటికే పలు నిర్మాణాలకు సంబంధించి పనులు ప్రారంభమయ్యాయి.. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా ముందే ప్లాన్ చేసుకుంటున్నారు. అమరావతి ప్రాంతానికి రాకపోకలు పెరిగాయి.. సచివాలయంతో పాటుగా హైకోర్టు కూడా అక్కడే ఉన్నాయి. నిత్యం ప్రజలు సొంత పనులపై రాజధానికి రావాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఆ రద్దీకి తగిన విధంగా రవాణా సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వంతో పాటుగా ఏపీఎస్ఆర్టీసీ భావిస్తోంది. అందుకే ఆర్టీసీ అమరావతిలో బస్టాండ్లు, డిపోలు, టెర్మినల్స్ నిర్మాణానికి భూములు కేటాయించాలని కోరుతోంది.. భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సీఆర్డఏకు ప్రతిపాదనలు కూడా పంపించింది. మొత్తం 165 ఎకరాల భూమిని కేటాయించాలని ఆర్టీసీ సీఆర్డీఏను కోరింది. అమరావతిలో మొత్తం తొమ్మిది నగరాలు ప్లాన్ చేశారు.. వీటిలో పరిపాలన, ఆర్థిక, న్యాయ, విజ్ఞాన నగరాలు ఉన్నాయంటున్నారు. అలాగే ఎలక్ట్రానిక్స్, పర్యాటక, ఆరోగ్య, క్రీడా, మీడియా నగరాలు కూడా ఉన్నాయి. ఈ నగరాల్లో బస్టాండ్లు, డిపోలు నిర్మించాలని ఆర్టీసీ ఆలోచన చేస్తోంది. ఒక్కో బస్టాండ్‌కు 5 ఎకరాలు, డిపోకు 5 ఎకరాలు అవసరం అవుతాయని భావిస్తున్నారు. మొత్తం తొమ్మిది బస్టాండ్లు, డిపోలకు కలిపి 90 ఎకరాలు కావాలని అంచనా వేశారు. ఈ డిపోల నుంచి బస్సులు నగరాల మధ్య రాకపోకలు ఉంటాయి. అలాగే అమరావతికి సమీపంలో ఉండే ప్రధాన నగరాలైన విజయవాడ, గుంటూరుకు కూడా రాకపోకలు కూడా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

# డిజిటల్, స్మార్ట్ విలేజ్ అభివృద్ధికి నారాకోడూరులో కేంద్ర బృందం సమావేశం





**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మండలంలోని నారాకోడూరు గ్రామంలో డిజిటల్ , స్మార్ట్ విలేజ్ అభివృద్ధికి డిజిటల్ సేవల డిమాండ్ అంచనా కోసం బుధవారం గ్రామంలో కేంద్ర బృందం సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారా కోడూరు లో ఏర్పాటు చేసిన గ్రామసభలో కేంద్ర ప్రభుత్వం టెలి కమ్యూనికేషన్ డైరెక్టర్లు, పీవీ ప్రవీణ్ డైరెక్టర్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్, డివిజన్ లెవెల్ అధికారి రాధిక, పాల్గొన్నారు. తహసిల్దార్ కె.శ్రీనివాస్ శర్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి ఊహారాణి సమావేశ వివరాలను తెలిపారు. జాతీయస్థాయిలో స్మార్ట్ విలేజ్ / సమృద్ధి విలేజ్‌గా చేసేందుకు నారాకోడూరు గ్రామంను ఎంపిక చేయటం జరిగిందని అందులో భాగంగానే గత నెల 22వ తేదీన నారాకోడూరు గ్రామాన్ని సందర్శించి ,గ్రామం లో మౌలిక సదుపాయాలు ఏమి ఉన్నాయి , ఏమి కావాలి పబ్లిక్ నుంచి భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ల శాఖ గ్రామస్థాయిలో ఒక సర్వే ప్రశ్న పత్రం ద్వారా గ్రామంలో డిజిటల్ సేవల డిమాండ్ అంచనా కోసం ప్రజల నుండి సమాధానాలు సూచనలు తీసుకోవడం జరిగింది. దీనికి ప్రభుత్వము ఏమి చేస్తుందని అనే విషయం గురించి వీడియో ద్వారా ప్రజలకు, డివిజన్ మండల ఉన్నత స్థాయి అధికారులకు గ్రామ సభలో తెలియజేశారు అన్నారు. గ్రామంలో డిజిటల్ సేవలకు ఉన్న డిమాండ్ ను అంచనా వేయడానికి ఈ ప్రతిపాదన చేయటం జరిగిందని చెప్పారు. 'సమృద్ధ గ్రామ్ 'చౌరవ క్రింద ప్రజలు, ప్రతినిధులు ఇచ్చిన సమాధానాలు సూచనలతో సమర్థవంతమైన ప్రణాళిక మరియు అమలులో సహాయపడేందుకు సర్వే పత్రం ద్వారా ప్రజల నుండి తీసుకోవడం జరిగిందని తెలిపారు . ప్రజల నుండి అవసరమైన వ్యక్తిగత సమాచారం తోపాటు, గ్రామంలో ఆరోగ్య సేవలు పొందడంలో అతిపెద్ద సవాళ్లు గురించి, విద్య , డిజిటల్ అక్షరాస్యత ఆన్లైన్ అభ్యాసం, ఆన్లైన్ ట్యూషన్ విద్యకు డబ్బులు చెల్లింపు విషయాలు గురించి, పాఠశాలలో డిజిటల్ అభ్యసన మౌలిక సదుపాయాలు గురించిన వివరణలు, నైపుణ్యాభి వృద్ధి అంశములు గురించి, వ్యవసాయ సేవలు, ఈ గవర్నెన్స్ సేవలు, నిఘా / భద్రత, ఈ కామర్స్ మరియు లాజిస్టిక్స్, ఆర్థిక చేరిక బ్యాంకింగ్ లేదా బీమా సేవలను ఉపయోగిస్తున్నారా అలాగే డిజిటల్ లావాదివి సమస్యలు ఎదురవుతున్నాయా అనే అంశాల పైన సమాచారం తీసుకున్నారు. పశు సంవర్ధక మరియు మత్స్య సంపద, జంతు మత్స్య వ్యాపారాన్ని పెంచుకోవడానికి డిజిటల్ సాధనాలు ఉపయోగిస్తున్నారా అనే వివరాలు, వ్యవసాయంలో డ్రోన్ సేవలు వినియోగం గురించి , పి సి ఆన్ స్టిక్ (టీవీ ద్వారా కంప్యూటర్) మీ టీవీని కంప్యూటర్ గా మార్చుకోవడానికి సౌకర్యాన్ని ఉపయోగించు కుంటున్నారా ఆన్లైన్ ఎడ్యుకేషన్ కంటెంట్ ఓ టి టి యాపులు నెట్ క్లిక్ హాట్ స్టార్ మొదలైన ఇంటర్నెట్ కనెక్షన్ కోరుకుంటున్నారా , పబ్లిక్ వై - ఫై (పి ఎం వాణి) విద్యార్థులకు ఉచిత పబ్లిక్ ఇంటర్నెట్ పాఠశాలలు మార్కెట్లు పబ్లిక్ వైఫై అందుబాటులో ఉండాలనే దానిపై ప్రజల స్పందనలు అభిప్రాయాన్ని తెలుసుకున్నారని చెప్పారు . ఆసక్తి కలిగి ఇవ్వాలనుకునే గ్రామ ప్రజల నుండి వ్యక్తిగత సూచనలు గ్రామంలో ఏదైనా సేవ సౌకర్యం లేదా శిక్షణకు సంబంధించి సూచనలు గ్రామస్థాయి సర్వే ప్రశ్నాపత్రం ద్వారా తీసుకోవడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి -2 ఆర్ సుబ్బారావు, ఏఈఆర్‌డబ్ల్యుఎస్ పి.శ్రీనివాసరావు, పిఆర్ఏఈఎస్‌కె ఫిరోజ్లాల్, వైద్యాధికారి అబ్రహం లింకన్, అగ్రికల్చర్ ఏవో బి.శ్రీనివాస్ నాయక్, ఏవో ఎ.ఉమాదేవి, మండల కోఆర్డినేటర్ స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీ కార్యదర్శి అజీజ్, ప్రధానో పాధ్యాయులు ఎం ఏడుకొండలు, ఏపీఎం శ్రీలక్ష్మి, విద్య, వైద్య, వ్యవసాయ డివిజన్ లెవెల్ అధికారులు, సహకార, సచివాలయ సిబ్బంది,పోలీసుశాఖ గ్రామ ప్రజలు రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా బదిలీలు నిర్వహించాలి : జడ్పీ చైర్మన్ క్రిస్టినా సూచన



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్**
ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా సూచించారు. గుంటూరు జిల్లా పరిషత్తు కార్యాలయంలో బుధవారం ప్రారంభమైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ కార్యక్రమం లో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో నిబంధనల మేరకు బదిలీలు చేయాలని అధికారులకు సూచించారు. రాత్రి పొద్దుపోయే వరకు ఈ బదిలీల ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. ఒకటో నంబరు సీరియల్ నుండి 750 నెంబరు వరకు కౌన్సిలింగ్ ను అధికారులు నిర్వహిస్తున్నారు. రాత్రి 9 గంటల సమయం వరకు 350 మందికి పైగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు డిఇఓ సి .వి .రేణుక, పల్నాడు డీఈఓ ఎల్. చంద్రకళ, జేడి శైలజ, పరిశీలకులు ఏ లక్ష్మీకుమారి ,సహాయ సంచాలకులు శైలజ భాయి, ఆర్. రమణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల కోసం బాబు భారీ యాక్షన్ ప్లాన్!

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలను గుర్తించి వాటి నివారణకు అధికారులు యాక్షన్ ప్లాన్ తయారుచేస్తారు. 2047 నాటికి ప్రతి నియోజకవర్గం మోడల్ గా తయారవుతుందని సీఎం ఆలోచనగా ఉంది. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యేలకు వారి సొంత కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. దీని వల్ల ఆ కార్యాలయంలో స్వర్ణాంధ్ర విజన్ 2047 నోడల్ అధికారి, అలాగే జిల్లా కలెక్టర్ ఆయా నియోజకవర్గంలోని సమస్యలను ఎప్పటికపుడు చర్చించి పరిష్కరించడానికి వీలు అవుతుందని చెబుతున్నారు.ఇక ఎమ్మెల్యేలు ఎవరికీ ఇప్పటిదాకా బస చేయడానికి ఒక స్థలం ఏదీ లేదని బాబు గుర్తించారు.. ఇకనుంచి ఎమ్మెల్యేలు పార్టీ ఆఫీసులలోనో లేదా ప్రభుత్వ అతిథి గృహాలలోనే బస చేయాల్సి ఉంటుంది.. దాంతో తాను వినూత్న ఆలోచనలతో ప్రతీ అసెంబ్లీ హెడ్ క్వార్టర్స్ లో ఆఫీసుని ఏర్పాటు చేయిస్తామని చెబుతున్నారు.
అంతే కాదు స్వర్ణాంధ్ర విజన్ 2047 అంటే చాలా కీలకమైన అంశాల మీద ప్రత్యేక ఫోకస్ పెడతారు. వాటిని రానున్న కాలంలో పరిష్కరిస్తారు. అలా ఆయా నియోజకవర్గాలను యూనిట్ గా తీసుకుని పనిచేయడం వల్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయి. అంతే కాదు అభివృద్ధి కూడా క్షేత్ర స్థాయిలో పెద్ద ఎత్తున జరుగుతుంది. అలా ప్రభుత్వం మరింత దగ్గరగా ప్రజల వద్దకు వెళ్ళినట్లు అవుతుంది. ఇక మంత్రులకు మాత్రమే ఇప్పటిదాకా ప్రత్యేక ఆఫీసులు అధికారులు ఉండేవి. ఇపుడు ఎమ్మెల్యేలకు ఆ హోదా ఇవ్వడం వల్ల వారి కలెక్టర్ సహా కీలక శాఖలకు చెందిన జిల్లా అధికారులు అంతా ఎమ్మెల్యేలతో కలసి పనిచేయడం వల్ల సమస్యలు కూడా చాలా త్వరగా పరిష్కారం అవుతాయని అంటున్నారు. ఎమ్మెల్యేలు సైతం తమ పదవికి ఒక హోదా గౌరవం పొందిన అనుభూతిని పూర్తి స్థాయిలో ఆస్వాదిస్తారు అని అంటున్నారు. అంతే కాదు ఈ తరహా ఎమ్మెల్యే కార్యాలయాలలో రాష్ట్రప్రభుత్వం నియమించిన వారందరితో సమన్వయం చేసుకోవడం కలెక్టర్ తో పాటు ఆయా ఎమ్మెల్యే బాధ్యతగా ఉంటుంది. ఇదే ఆఫీసులో సచివాలయాల నుండి ఐదుగురు ఉద్యోగులతో కూడిన ప్రత్యేక బృందం కూడా అందుబాటులో ఉంటుందని చెబుతున్నారు. అంతే కాదు నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసే ప్రతి స్వర్ణాంధ్ర 2047 యూనిట్‌కు నియోజకవర్గ ఎమ్మెల్యే చైర్మన్‌గా,జిల్లా అధికారి నోడల్ అధికారిగా ఉంటారు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడానికి రూ.10 లక్షలు విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విధంగా సకల సదుపాయాలను ఎమ్మెల్యేలకు అందిస్తారు. వారు చేయాల్సిందల్లా తమ నియోజకవర్గ పరిధిలో ఆరోగ్యకరమైన వాతావరణం అలాగే సంపన్న వంతమైన సమాజాన్ని సంతోషమయమైన ప్రాంతాన్ని నిర్మించడమే లక్ష్యంగా చేసుకోవాలని అంటున్నారు. ఈ విధంగా వారు ఎక్కడికక్కడ యాక్షన్ ప్లాన్ ని రెడీ చేసుకుని దానిని 2029 నాటికి సాధించేందుకు కృషి చేయాలని బాబు టార్గెట్లు పెడుతున్నారు. అంతే కాదుజ్ ప్రభుత్వ-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం పీ 4 పేరుతో ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇది నిరంతరంగా సాగే కార్యక్రమం అని ముఖ్యమంత్రి చెప్పారు. ఫ్4 కార్యక్రమం ద్వారా ఆర్థికాభివృద్ధి పేదరిక నిర్మూలన లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెట్టుకుంది. ఇల ప్రతీ ఎమ్మెల్యే కూడా తన సొంత లక్ష్యాలని అలాగే సొంత నెట్‌వర్క్‌ను నిర్మించుకోవాలని చంద్రబాబు కోరుతున్నారు. అంతే కాదు ఎవరికి వారు వారి నియోజకవర్గాల అభివృద్ధికి సహాయపడటానికి మేధో సంపత్తి కలిగిన బృందాలను ఎంపిక చేసుకుని ముందుకు సాగాలని కోరుతున్నారు. నిజంగా ఇది వినూత్నమైన కార్యక్రమంగా ఉంది అని చెప్పాలి. సీఎం చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పలువురు ఎమ్మెల్యేలు చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి అధికారులు, ఎమ్మెల్యేలు సమన్వయంతో పనిచేస్తే సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు.

# దస్తావేజులు పోయినవి

**దాచేపల్లి మండలం కేసానుపల్లి గ్రామంలో నివసిస్తున్న షేక్ సైదాబీ భర్త మస్తాన్ . మేము కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాళ్లము. ఇటీవల కాలంలో మేము ఒకరోజు జిరాక్స్ నిమిత్తము ఒరిజినల్ డాక్యుమెంట్ తీసుకొని కేసానుపల్లి నుండి దాచేపల్లి కి ఆటో ఎక్కి వెళుతుండగా దాచేపల్లిలో సెంటర్లో దిగి ఒరిజినల్ డాక్యుమెంట్ కవర్ చూసుకోగా మార్గమధ్యలో ఎక్కడో పోయినది. డాక్యుమెంట్ నెంబర్ 3756 / 2010, తేది 30.07.2010 . సర్వేనెంబర్ 336 /8, 96 అడుగులు విస్తీర్ణం కలదు. 1, 49, 000 / -రూపాయల విలువ కలదు . కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల స్థానిక దాచేపల్లి పోలీస్ స్టేషన్లో కాని, షేక్ సైదాబీ భర్త మస్తాన్ లకు అప్పజెప్పవలసిందిగా మనవి చేసుకుంటున్నాము.**

**ఇట్లు**
**షేక్ సైదాబీ, భర్త మస్తాన్**
**కేసానుపల్లి (గ్రామం), దాచేపల్లి (మండలం), పల్నాడు (జిల్లా ).**
**సెల్ : 9121032694,8885215397**

# బొల్లవరంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

## కార్యక్రమంలో పాల్గొన్న కన్నా





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

ముప్పాళ్ల మండలం బొల్లవరం గ్రామంలో ఏరువాక పౌర్ణమి వేడుకలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందు భూమి పూజ చేయడం అనాదిగా వస్తున్న ఆచారం అన్నారు. విస్తారమైన వర్షాలతో నదులన్ని నిండి పంట భూముల్లో సిరుల పంట పండాలని రైతన్నల ఇంటా పండగ వాతావరణం వెల్లివిరవాలని కోరుకుంటున్నానన్నారు.అన్నదాత చేపట్టే ప్రతి కష్టం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.`రైతు సోదరులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసులు రెడ్ బుక్ పాలన నుండి బయటికి రావాలి: గజ్జల

- దోషులపై చర్యలు తీసుకోవాలి.
- టిడిపి నాయకులు చేతిలో గాయపడ్డ శ్రీహరిని పరామర్శ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

పోలీసులు ఇప్పటికైనా రెడ్ బుక్ పాలన నుండి బయటకు రావాలని వైయస్సార్సీపి సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి అన్నారు. రాజుపాలెం మండలం కొత్త బోధనం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త రాంపాటి శ్రీహరి జరిగిన దాడిని ఖండించారు. ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న శ్రీహరిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటాడని పథకం ప్రకారం దాడి చేసి, టిడిపి నాయకులు గాయపరిచారన్నారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చరు .సుధీర్ భార్గవ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఇటీవల చంద్రబాబు నాయుడు



అఫీషియల్గా గాని అనాఫిషియల్గా గాని వైసీపీ వారికి పని చేయొద్దని తెలియ జేశారన్నారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ పార్టీ అయినా పర్వాలేదు వారికి పని చేయాలని తెలియ జేశారని, చంద్రబాబు నాయుడు మాటలను వీడియో రూపంలో ఖండించినందుకు వైసిపి కార్యకర్తపై దాడి చేశారన్నారు. శ్రీహరి పై తోట ఆంజనేయులు, తోట నరసింహస్వామి, వేల్పుల నర సింహారావులు పథకం ప్రకారం దాడి చేసి గాయపరిచారన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా పోలీసు వారు తగిన చర్యలు తీసుకోవా లని లేనియెడల కార్యకర్తలు సహనం కోల్పోతే పరిస్థితి చేయి దాటి పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల, గ్రామ, స్థాయి ప్రజాప్రతినిధులు పార్టీ అను బంధ విభాగాల బాధ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధిపై విజయోత్సవ సభ

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలో గత ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై విజయోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు .మండల పరిషత్ సమావేశ మందిరంలో సభను ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యాలయంలోను, మండల పరిషత్ కార్యాలయంలో, మండలంలోని 18 గ్రామాల్లో 192 పనులకు గాను 14 17 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హా , గుంటూరు పార్లమెంట్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, హాజరై బోర్డులను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీ షేక్ జబీన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య,, కే.సం.నేని శ్రీ అనిత, గుడూరు వెంకటరావు ,మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, తాసిల్దార్ ఐ .సునీత ,డిసి చైర్మన్.జి . అనిల్ ,సర్పంచి బి ఖుషి. భాయ్ ,పంచాయతీ కార్యదర్శి కె .వివేకానంద, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ సైయెంట్ ఏఐసీటీఈ(అఖిల భారత సాంకేతిక విద్యామండలి)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో బుధవారం సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ ప్రతినిధులతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం అధికారులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఇది త్రైపాక్షిక ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా ప్రధానంగా నగర ఆధారిత ఇన్నోవేషన్ క్లస్టర్లను ప్రారంభించేందుకు సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సహకారం అందించను న్నాయి. మొదటగా విశాఖ నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి. విద్యాసంస్థల్లో వ్యాపార దృక్పథం, మేథోసంపత్తి సృష్టితో పాటు స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించనున్నారు. ఇందుకు విద్యార్థులు, అధ్యాపకులు, సంస్థలలో నైపుణ్యాలు, సామర్థ్య పెంపునకు కృషిచేయనున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యాసంస్థలు, పరిశ్రమలు, పెట్టుబడుదారుల మధ్య సహకారాన్ని పెంపొందించనున్నారు.

**ఐ-కేర్, ఐ-కేఫ్ సెంటర్స్ ఏర్పాటు**



ఈ ఒప్పందంలో భాగంగాఐ కేర్ (ఇన్నోవేషన్ క్రియేషన్ అండ్ రీసెర్చ్ ఫర్ ఎంట్రప్రెనెర్ షిప్), ఐ కేఫ్ (ఐడియా క్రియేషన్ అండ్ ఆక్సిలరీ ఫెసిలిటీస్ ఫర్ ఎంట్రప్రెనెర్ షిప్) కేంద్రాలను స్థాపించడంతో పాటు ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో మేథోసంపత్తి హక్కులు, సాంకేతిక బదలాయింపు కేంద్రాలు ఏర్పాటుచేయనున్నారు. ముఖ్యంగా విశాఖ ప్రాంతంలోని విద్యాసంస్థలపై దృష్టిసారించ నున్నారు. బూట్ క్యాంప్స్, హ్యాకథాన్లు, ఇన్నోవేషన్ ఫెయిర్స్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కాంపిటీషన్స్ నిర్వహిస్తారు. క్లస్టర్ స్థాయి కాంక్లేవులు, పరిశ్రమ నిపుణులతో మార్గనిర్దేశ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

విద్యార్థులు, అధ్యాపకుల్లో ఇన్నోవేషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కోసం శిక్షణ, సామర్థ్యం పెంపునకు కృషిచేయనున్నారు. వివిధ రాష్ట్ర విభాగాల మధ్య సమన్వయం కోసం నోడల్ ఆఫీస్ గా ఏపీఎస్ఎస్ డీసీ వ్యవహరించనుంది.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే.రఘు, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, సైయెంట్ సంస్థ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి, ఏఐసీటీఈ వైస్ ఛైర్మన్, కేంద్ర విద్యాశాఖ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ అభయ్ జేరే, సైయెంట్ లిమిటెడ్ ప్రెసిడెంట్, కార్పోరేట్ ఫంక్షన్స్ హెడ్ డాక్టర్ పీఎస్ఎస్వీ నరసింహం, ఏఐసీటీఈ, కేంద్ర విద్యాశాఖ ఇన్నోవేషన్ సెల్ అసిస్టెంట్ ఇన్నోవేషన్ డైరెక్టర్ దీపన్ సాహూ, బీవీఆర్ స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సీఈవో డాక్టర్ సుధాకర్ పి. ఏపీ విట్ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ ఎస్.వి కోటా రెడ్డి, సైయెంట్ లిమిటెడ్ సీఎస్ఆర్ ప్రోగ్రామ్స్ సీనియర్ డైరెక్టర్ కృష్ణ మోహన్ దీవి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు

**- పెనుమాకలో పాములు నాయక్‌కు సొంత ఇంటిని నిర్మించి ఇచ్చిన సీఎం చంద్రబాబు**

**- సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన పాములు నాయక్ దంపతులు**

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

ఎన్నో ఏళ్లుగా తాము నివాసం ఉంటున్న పూరి గుడిసె కష్టాలు తీర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని బాణావత్ పాములు నాయక్-సీతమ్మ నాయక్ దంపతులు అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజక వర్గ పరిధిలోని తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో గత ఏడాది జులై 1వ తేదీన జరిగిన ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుగాలి కాలనీకి చెందిన బాణావత్ పాములు



నాయక్ -సీతమ్మ నాయక్ దంపతుల నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు పెంచిన రూ.4వేల పెన్షన్ అందజేసి అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో పూరిల్లు వల్ల ఇబ్బంది పడుతున్నామని, ప్రభుత్వం తరపున తమకు పక్కా నివాస గృహం నిర్మించాలని పాములు నాయక్ దంపతులు సీఎం చంద్రబాబు నాయుడును వేడుకున్నారు. స్పందించిన ఆయన పక్కా గృహాన్ని వీలైనంత త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో జులై 10వ తేదీన పాములు నాయక్ ఇంటి నిర్మాణ పనులకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 12 లక్షలతో పక్కా గృహ నిర్మాణాన్ని పూర్తి చేశారు. పక్కా గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.80 లక్షలు మంజూరు చేయగా, మిగిలిన సొమ్మును మంత్రి నారా లోకేష్, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు సహకారంతో పక్కా గృహ నిర్మాణాన్ని పూర్తి చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలని అనుకున్నా కొన్ని అనివార్య కారణాల వల్ల వీలుపడలేదు. ఈ నేపథ్యంలో బుధవారం ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా నూతన గృహ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాములు నాయక్ దంపతులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మా పూరి గుడిసెకు వచ్చి



పెంచిన పెన్షన్ డబ్బులు ఇవ్వడంతో పాటు మా కష్టాలు అడిగి తెలుసుకుని పక్కా గృహాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. చంద్రన్న ఇచ్చిన హామీ మేరకు స్థానిక పార్టీ నాయకుల సహకారంతో పక్కా గృహం నిర్మాణం పూర్తి చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్ బాబుకు, స్థానిక నాయకులు కొల్లి శేషుకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, పాలెపు రామారావు, బొర్రా కృష్ణవందన, పటాన్ జానీ ఖాన్, గాదె శ్రీనివాసరావు, కళ్ళం అనంతశివారెడ్డి, కోటపృథ్వి, నెమలికంటి సాంబశివరావు, రావూరి సాంబయ్య, రావూరి నరసింహ రావు, బాణావత్ నాగరాజు నాయక్(బుజ్జి), రాములు నాయక్, కొరివి రంగబాబు, నేనవత్ శ్రీను నాయక్, కట్టేపోగు సాంబశివరావు, బొక్కా కటయ్య, తాళ్ళూరి సెబాస్టియన్, మండలనేని లక్ష్మి నారాయణ, షేక్ ముస్తఫా, పటాన్ నాగుల్ మీరా ఖాన్, మీరా వలి, , ఈసా సలాం, బొక్కా నాగరాజు, దార్ల బ్రహ్మ నందం, రమేష్, అందె గోపాల రావు, వెల్లుల రాజేష్, అందె బాబురావు , దాసరి కృష్ణ, వల్లభపురం శంకర్ దంపతులు, గాదె బాసివిరెడ్డి, కునపురెడ్డి రమేష్, మెల్లెంపూడి గ్రామ టిడిపి అధ్యక్షులు షేక్ నాగుల్, కొలనుకొండ గ్రామ అధ్యక్షులు కంచర్ల రంగారావు, గాదె వినయ్, కాట్రగడ్డ మధుసూదన్ రావు ,జొన్న రాజేష్, తెనాలి మాణిక్యం, నాగార్జున గ్రామ టీడీపీ నాయకులు, బూత్ ఇంచార్జిలు, ఇతర కూటమి నేతలు గ్రామ మహిళలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు

**-ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు.**

**- పెనుమాక లో బీసీ బాలుర వసతి గృహ నిర్మాణానికి శంఖుస్థాపన**



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

వెనుకబడిన తరగతుల విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెనుమాకలో రూ.3.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీసీ బాలుర వసతి గృహ నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చిల్ల పల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం రూ.3.50 కోట్ల రూపాయల నిధులతో హాస్టల్ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరుగుతుందనే విషయం మరోసారి రుజువైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. మంగళగిరి ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలని మంత్రి లోకేష్ నిరంతర కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు హాస్టల్ లో కాదు ఇంట్లో ఉన్నామనే విధంగా హాస్టల్ నిర్మాణం జరుగనుందన్నారు. విద్యార్థులకు వసతి సౌకర్యాలు ఎంతో కీలకమని, ప్రధానంగా సామాజికంగా వెనుకబడిన విద్యార్థులు రాణించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కళ్ళం రాజశేఖరరెడ్డి, టీడీపీ గ్రామ అధ్యక్షులు రవీంద్ర, జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, నాయకులు జొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల నూతన వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

.దుగ్గిరాల గ్రామంలోని దళితవాడలో ఉన్న సోషల్ వెల్ఫేర్ ఎస్సీ బాలికల నూతన వసతి గృహ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు .రాష్ట్ర మంత్రివర్యులు మంగళగిరి నియోజకవర్గం శాసనసభ్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు మూడుకోట్ల 50 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో నిర్మాణాన్ని చేపట్టను న్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ,తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ కూటమి నాయకులు హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ గుప్త, సోషల్ వెల్ఫేర్ డి ఈ. రాము,ఏఈ, నరేంద్ర, ఏ ఎస్ డబ్ల్యు రామారావు, తాసిల్దార్ ఐ. సునీత, ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కే. జవహర్లాల్ నెహ్రూ, వార్డెన్ నిర్మల, ఎంపీపీ షేక్. జబీన్ , వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య, మరీదు రాము ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కేసం నేని శ్రీ అనిత, గ్రామ సర్పంచ్ బి .కుషీ భాయ్, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,డి సి ఛైర్మన్ గొర్నెని అనిల్, గుడూరు వెంకటరావు, వి. నరసింహారావు, పి. గణేష్ , ఎంపీటీసీలు. పుతుంబాక సాయి కృష్ణ, టి అశోక్, కొంగర జోగేంద్ర ప్రసాద్, చుండూరు, ఉమా మహేశ్వరరావు, గ్రామ సెక్రటరీ కే .వివేకానంద కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగిరెడ్డిపాలెంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి : ఏ. ఓ రమ్మమ్మ

**మాచవరం, మేజర్ న్యూస్ :**

మాచవరం మండలంలోని గంగిరెడ్డి పాలెం గ్రామములో మండల వ్యవసాయ అధికారిని కె .రామమ్మ ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.మండలంలోని ప్రతి రైతు విత్తన కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లును తీసుకొని బిల్లును జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ సహాయకులు యం. నరసయ్య, గ్రామ రైతులు యారాశి నరేంద్ర ,మండలములోని కౌలు రైతులకు పంట సాగు దారిని హక్కు పత్రం (సి.సి.ఆర్.సి) కార్డులు రెవెన్యూ వారు మరియు వ్యవసాయ శాఖ వారి అందచేయటం జరుగుతుందని, కౌలు రైతులు దరఖాస్తు



చేసుకోవాలని యం. ఆర్. ఓ నాగ మల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.టి ప్రవంతి, వ్యవసాయ అధికారిని కె .రామమ్మ , అన్ని గ్రామాల వి. అర్.ఓలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి




**గుంటూరు, మేజర్ న్యూస్:**

గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామం లో ఏరువాక పౌర్ణమి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, నూతన జిల్లా అధికారి యు నరసింహారావులు అరకదున్ని ఏరువాక సాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతులు శ్రేయస్సు కోసం ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ఏరువాక పౌర్ణమి నిర్వహించటం శుభపరిణామం అన్నారు. రైతులు సేంద్రియ ఎరువులను ఉపయోగించటం మానుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏడిఏ తోట శ్రీనివాసరావు, జడ్.బి.ఎన్.ఎఫ్.డి .పి.ఎం రాజకుమారి, ఏడిఏ సునీత, శివకుమారి, ఏవో సుబ్రహ్మణ్యం, గ్రామ మాజీ ఉపసర్పంచ్, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత వంగా నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డి ఏ ఓ వెంకటేశ్వర్లు సేవలు అభినందనీయం



గుంటూరు, మేజర్ న్యూస్:

జిల్లా వ్యవసాయ అధికారిగా నున్నా వెంకటేశ్వర్లు అందించిన సేవలు అభినందనీయం అని పలువురు మహిళా రైతులు కొనియాడారు. గుంటూరు జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న ఆయన నంద్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జొన్నలగడ్డ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత వంగా నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా రైతులు డీఏవో ను బుధవారం ఘనంగా సత్కరించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ... ప్రభుత్వ పథకాలను అర్హులైన రైతులకు అందించిన ఘనత ఆయనకు దక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

నరసరావుపేటలో ఏరువాక రైతుల పండుగని, వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని శాసనసభ్యులు డాక్టర్. చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెట్రువారిపాలెం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పుడమి తల్లికి పూజలు చేశారు. హాలంపట్టి, కాడి ఎద్దులను అదిలించి, దుక్కి దున్నారు. అనంతరం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ప్రకృతి కూడా కూటమి ప్రభుత్వానికి సహకరిస్తుంద



న్నారు. తొలకరి రోజే వర్షం పడటం మంచి వాతావరణమన్నారు. విత్తనాలు, ఎరువులు, రైతులకు అవసరమైన అన్ని రాయితీ పనిముట్లను సకాలంలో అందించి వ్యవసాయ రంగానికి చేయూత నిచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్‌లు కృషి చేస్తున్నారని వివరించారు. వారి ఆదేశాల మేరకే ఏరువాక నిర్వహిస్తున్నామన్నారు. రైతులు, వ్యాపారస్తులు అందరూ బాగుంటేనే సమాజం వృద్ధి చెందు తుందన్నారు. సాంప్రదాయ బద్ధమైన పండుగలు అన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం తరపున కూడా రైతులకు,అన్ని వర్గాల ప్రజలకు ఏరువాక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది అంతా సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండి దేశం సుభిక్షంగా ఉండాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## 8కోట్ల 20 లక్షలతో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, హాస్టల్ ప్రారంభం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

నరసరావుపేట మండలం, పెద తురక పాలెం గ్రామంలో,, రూ. 8.20 కోట్లతో గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, హాస్టల్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం జరిగిన సమావేశంలో శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. 240 మంది గిరిజన విద్యార్థులకు ఉపయోగకరంగా పాఠశాల, వసతి భవంతి సర్వాంగ సుందరంగా నిర్మించడం జరిగిందని అన్నారు. పల్నాడు వ్యాప్తంగా గిరిజన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఏడు హాస్టల్స్ ను ఏర్పాటు చేయాలని



ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. పల్నాడు వ్యాప్తంగా 3500 మంది గిరిజనులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు, అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో రైతులకు అందించే 20వేల ప్రోత్సాహకాలను కూడా అందించబోతున్నట్లు తెలిపారు. పల్నాడు లోని గిరిజనుల అభివృద్ధికి ఎన్నడూ కట్టుబడి ఉంటానని, ఆయా ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ పథకం జన్మన్ కింద మౌలిక సదుపాయాలు కల్పించబోతు న్నట్లు తెలిపారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చైర్మన్గా నియామకం తనపై బాధ్యతను పెంచిందని, రాష్ట్రంలో ధాన్యం సేకరణ, ఆహార వ్యవస్థ పై నిఘా పెంచుతాం అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు రాష్ట్రంలో.. ధాన్యం బియ్యం, అక్రమ రవాణా అరికట్టేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రారంభోత్స వం ముందు.. నరసరావుపేట కలెక్టర్ ఆఫీస్ లో, గిరిజనాభివృద్ధికి సంబంధించి జరిగిన సమావేశంలో ఎంపీ కృష్ణదేవరాయులు పాల్గొన్నారు.

# ఒకేరోజు మూడు వసతిగృహాలకు శంకుస్థాపనలు

- మంత్రి లోకేష్ స్ఫూర్తితో ముందుకొచ్చిన కార్పొరేట్ సంస్థలు
- గణపతినగర్, పెనుమాక, దుగ్గిరాలల్లో భూమిపూజ
- 11.50 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మోడల్ హాస్టళ్ల నిర్మాణం

**మంగళగిరి మేజర్ న్యూస్:**

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న శుభవేళ... మంగళగిరి నియోజకవర్గంలో ముచ్చటగా మూడు వసతి గృహాల నిర్మాణానికి బుధవారం ఉదయం భూమి పూజ జరిగింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో ఆయన స్ఫూర్తితో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద 11.50 కోట్ల నిధులు సమకూరడం విశేషం. ఈ మేరకు మంగళగిరి గణపతినగర్లో నంబూరు వీవీఐటీ చారిటబుల్ ట్రస్టు రూ. 4.50 కోట్ల సీఎస్ ఆర్ నిధులతో సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్, వీవీఐటీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే తాడేపల్లి మండలం పెనుమాకలో రాడికో ఖైతాన్ లిమిటెడ్ సహకారంతో రూ. 3.50 కోట్ల నిధులతో నిర్మించనున్న బీసీ బాయ్స్ హాస్టల్‌కు ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేయగా, మండల కేంద్రం దుగ్గిరాలలో సెల్ కాన్ సంస్థ సహకారంతో రూ. 3.50 కోట్ల నిధులతో నిర్మించనున్న సోషల్ వేల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌కు సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు సంప్రదాయబద్ధంగా శంకుస్థాపన చేశారు. గణపతినగర్లో భూమిపూజ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పూర్తయిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతోపాటు కొత్తగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని చెప్పారు. వీటిలో భాగంగా ఈ వేళ మంగళగిరిలో మన మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ వసతి గృహాలను మోడల్



హాస్టళ్లుగా తయారుచేయాలనే ఉద్దేశంతో సీఎస్ఆర్ నిధులను సమకూర్చారని తెలిపారు. గణపతినగర్లో వీవీఐటీ ఛారిటబుల్ ట్రస్ట్ రూ. 4.50 కోట్లు, పెనుమాకలో రాడికో ఖైతాన్ లిమిటెడ్ రూ. 3.50 కోట్లు, దుగ్గిరాలలో సెల్ కాన్ సంస్థ రూ. 3.50 కోట్లతో హాస్టళ్ల నిర్మాణానికి ముందుకొచ్చారని తెలిపారు. ఈ హాస్టళ్లన్నింటిలో ప్రీ మెట్రిక్, పోస్టుమెట్రిక్ చూసుకొని దాదాపు ఒక్కో వసతి గృహంలో 150నుంచి 170 మంది విద్యార్థులకు వసతి కల్పించడమే కాకుండా మోడరన్ గా కిచెన్, డైనింగ్ హాల్, లివింగ్ రూమ్స్, డార్మెటరీలు, స్టడీ హాల్ వంటి వసతులతో నిర్మాణాలు జరుగుతాయన్నారు. ఈ వర్క్స్ అన్నీ కూడా తొమ్మిది, పది నెలల్లో పూర్తయి వచ్చే విద్యాసంవత్సరానికి వసతి గృహాలను ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో టీటీడీ పాలకమండలి తమ్మిశెట్టి జానకీదేవి, ఏపీఈడబ్ల్యూఐడీసీ కుప్పం రాజశేఖర్, ఏపీఎంఎస్ఐడీసీ చిల్లపల్లి శ్రీనివాసరావులు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ ను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యనందించడమే ధ్యేయంగా మంత్రి నారా లోకేష్ పెట్టుకున్నారని, దానికి తగినట్లుగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ నిధులతో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వసతిగృహాల అభివృద్ధిని గాలికి వదిలేసిందన్న విమర్శించారు. వసతి గృహాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు.ఆయా కార్యక్రమాల్లో వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి తహసీల్దార్ కె.దినేష్ రాఘవేంద్ర, పంచాయితీ రాజ్ డీఈ గుప్తా, సోషల్ వెల్ఫేర్ డీఈ డి రాము, ఏఈ నరేంద్ర, ఏఎస్ డబ్ల్యూవో రామారావు, డీసీ చైర్మన్ జి అనిల్, దుగ్గిరాల తహసీల్దార్ ఐ.సునీత, ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ కె.జవహర్ లాల్ నెహ్రూ, ఎంపీపీ షేక్ జబిన్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మరీదు రాము, ఎంపీటీసీ పి.సాయి చైతన్య, టీడీపీ మండల అధ్యక్షురాలు అధ్యక్షురాలు కేశంనేని శ్రీ అనిత, బీజేపీ మండల అధ్యక్షులు పసుపులేటి గణేష్, ఎంటీఎంసీ జనసేన అధ్యక్షుడు మునగపాటి మారుతీ రావు, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు, టీడీపీ మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, దుగ్గిరాల మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళ అశోక్ యాదవ్, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, నాయకులు గూడూరు వెంకటరావు, వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, తిరుమలశెట్టి కొండలరావు, పాలేటి వీరేంద్రనాథ్, వల్లూరు నరసింహారావు, దేవరపల్లి చంటి, గాదె శ్రీనివాసరావు, పాలేపు రామారావు, బీసీ వెల్ఫేర్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జూలకంటి..

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని కొప్పు నూరు గ్రామంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం పర్యటించారు. మండల నాయకులు గుండాల శ్రీనివాసరావు మాతృమూర్తి రాములమ్మ పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొని, కుటుంబాన్ని పరామర్శించారు. రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో మరో టీడీపీ నాయకులు రేఖా అంజి యాదవ్ ఇటీవల పిడుగుపాటుతో మృత్యు వాతపడగా.. ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పొగాకు రైతులను ఆదుకోండి : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:**



నియోజకవర్గంలో పెద్దఎత్తున నిలిచినపోయిన పొగాకు నిల్వలను కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి జిల్లా మార్కెటింగ్ శాఖాధికారులను కోరారు. బుధవారం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో జరిగిన దిశా మీటింగ్ లో పాల్గొన్న ఆయన .. నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కావాల్సిన నిధులు, పనుల పురోగతికి రావాల్సిన నిధుల పై.., ఖరీఫ్ సీనజనల్ రైతులకు అందించాల్సిన ఎరువులు,విత్తనాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అలానే దళారి వ్యవస్థ మూలంగా మిర్చి, పత్తి రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వ మార్కెంటింగ్ వ్యవస్థ ద్వారా రైతు ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. పండిన పంటకు గిట్టుబాటు ధర లేక నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోయ్యారు. పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించి, ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక హైబ్రీడ్ పత్తి విత్తనాలు ద్వారా ఏటా రైతుల దిగుబడులు రాక, ఘోరంగా నష్టపోతున్నారని.., నకిలీ బీటీ విత్తనాలు అమ్మే అక్రమార్కులపై అధికారులు దృష్టిసారించాలని పేర్కొన్నారు. లాభసాటి వ్యవసాయానికి అధికారుల పాత్ర, పర్యవేక్షణ ఎంతో కీలకమని ఆయన చెప్పారు.

## కళాకారుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

### - ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



కళాకారుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లి-ప్రాతూరు లో రాష్ట్ర కార్యాలయ ఏర్పాటు కు బుధవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ నేతృత్వంలో సమీప ప్రాంతాల కళాకారులు, కళాపోషకులు, వివిధ కళాపరిషత్తుల నిర్వాహకులు, పలువురు రచయితలు, ఆత్మీయులు హాజరై ఏపీ నాటక అకాడమీ కార్యాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ...కళాకారులకు అండగా ఉంటామని హామీనిచ్చారు. త్వరలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేయూతతో రంగస్థలం, వృత్తి కళాకారులకు భరోసాతో కూడిన వరాలు వెలువడనున్నట్లు చెప్పారు. కళాకారుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం హయాంలో కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వకపోగా రంగస్థల ప్రత్యేక రోజులను నిర్లక్ష్యం చేశారని... ప్రతిష్టాత్మకమైన నంది, హంస, కందుకూరి అవార్డులు పట్ల చిన్న చూపుచూశారని గుర్తుచేశారు. కరోనా సమయంలోనూ కళాకారుల బాగోగులు పట్టించుకోకుండా నడిరోడ్డున పడవేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, యువనేత, మంత్రివర్యులు నారా లోకేష్ కళలు, కళాకారులకు అండగా ఉంటున్నారని వివరించారు.

## సీడ్ ఏపీతో యువతకు వెన్నుదన్ను: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఉద్యోగ, స్వయం ఉపాధి అంశాలపై సీడ్ ఏపీ అందిస్తున్న నైపుణ్య శిక్షణ యువతకు వెన్నుదన్నుగా నిలుస్తోందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో సీడ్ ఏపీ ద్వారా నిర్వహించిన ఒక్కరోజు వర్క్ షాపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే జూలకంటి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో యువతకు వివిధ రంగాలపై నైపుణ్య శిక్షణ ఇచ్చి.., కచ్చితమైన ఉపాధి మార్గాలను చూపుతోందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గం పరిధిలో అనుకూలమైన వ్యాపార, చిన్న పరిశ్రమల స్థాపన వంటి అంశాలపై ఉచితంగా శిక్షణ పొంది., బ్యాంకు రుణాల ద్వారా ఔత్సాహిక పారిశ్రామీకవేత్తలుగా ఎగదాలని ఆయన ఆకాంక్షించారు. వెనుకబడి ఎగువ పల్నాడులోని యువత ఆర్థిక చేయూతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అవకాశా లను అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం వ్యవసాయం, అనుబంధ రంగాలు, చిన్నతరహా పరిశ్రమల స్థాపన, సంస్థలను నెలకొల్పేందుకు అనుకూలమైన శిక్షణ, సంబంధిత అనుమతి పత్రాలు, బ్యాంకు రుణాలు వంటి అనేక అంశాలను వర్క్ షాపులో పాల్గొన్నవారికి నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో సీడ్ ఏపీ స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీదేవి, సెంచ్యూరియన్ యూనివర్సిటీ డాక్టర్ సాయిరాం, ఫుడ్ ప్రాసెసింగ్ డీఆర్పీ శ్యాంప్రసాద్, మండల ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చేస్తాం : జీవీ ఆంజనేయులు

**ఈపూరు మేజర్ న్యూస్:**



రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతును రాజుగా చేసే విధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో బుధవారం ఏరువాక పౌర్ణమి జరుపుకున్నారు. ఈ సందర్భంగా వినుకొండ శాసనసభ్యులు జివి ఆంజనేయులు మాజీ శాసనసభ్యులు, జి.డి.సి.సి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావులు దుక్కి దున్నే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పంటలు సమృద్ధిగా పండాలని అధిక దిగుబడులతో రైతులకు లాభాలు రావాలని గోమాత, భూమాత, ప్రకృతి మాతలకు పూజలు చేశారు.రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా నదులు అందనిసంధానం చేసి రెండు పంటలు పండించే విధంగా సాగునీరును కృషి చేస్తున్నామన్నారు పోలవరం బనికచర్ల రైతులు రెండు పంటలు పండించి ఆర్థిక అభివృద్ధికి అప్పుడు అవకాశం ఉందన్నారు. వ్యవసాయ పనిముట్లను, విత్తనాలు, అందజేస్తుంద న్నారు. రైతులకు పూలరకాల వ్యవసాయ పనిముట్లు అందజేయడం వలన అన్నదాతలకు కొంతమేర విసులపాటు కల్పించినట్లు అవుతుందన్నారు. ముఖ్యంగా రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు ఆచరించాలనిసూచించారు. అదేవిధంగా పంటలపై పురుగు మందులు, ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఈ మురళి, డిపిఎం అమల కుమారి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధిరాపర్ల జగ్గారావు, పెమ్మసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న ఆధార్ స్పెషల్ క్యాంపులు

**మాచవరం, మేజర్ న్యూస్**



మాచవరం మండలంలో మూడు రోజులు పాటు మాచవరం పిన్నెల్లి మోర్జంపాడు పిల్లుట్ల గ్రామ సచివాలయాల్లో 15 సంవత్సరాలలోపు పాఠశాల విద్యార్థులకు కొత్త ఆధార్ కార్డు నమోదు ప్రక్రియను సజావుగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి నాలుగు సచివాలయాల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త ఆధార్ కార్డులను నమోదు చేస్తున్నారు బయోమెట్రిక్ ద్వారా డిజిటల్ అసిస్టెంట్లు ఈ నమోదు ప్రక్రియను చేస్తున్నారు. ఈ స్పెషల్ఆధార్ క్యాంపులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇన్చార్జి ఎండిఓ వెంగళ రావు కోరారు. ఈ కార్యక్రమాలు డిజిటల్ అసిస్టెంట్లు లక్ష్మి దిల్షా సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవసారి భూ సమీకరణను అడ్డుకుంటాం..

### ఎకరాకి కోటి రూపాయలతోపాటు 1250 గజాలు రైతులకు ఇవ్వాలి

### ఆంధ్రరాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కోటేశ్వరరావు

**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**



రైతులను మోసం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కుట్రపూరితమైన ఆలోచనలతో భూసమీకరణ చట్టాన్ని తీసుకు రాబోతోందని, ఎట్టి పరిస్థితులను ఈ చట్టాన్ని అమలులోకి రానివ్వబోమని ఆంధ్రరాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 11 సంవత్సరాల క్రితమే 33 వేల ఎకరాలు భూ సేకరణ పేరిట రాజధాని నిర్మాణం కోసం భూములు అడిగితే రాష్ట్ర ప్రజలు మన రాష్ట్రం కోసం, మన రాజధాని కోసమే అని నమ్మి భూములు ఇచ్చి రైతులు మోసపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. 11 సంవత్సరాల గడిచిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు అభివృద్ధి చేయలేకపోయిందని ఆరోపించారు. మళ్లీ 40 వేల ఎకరాలు భూములు కావాలని భూసమీకరణ పేరుతో ముందుకొస్తున్నారని ఎట్టి పరిస్థితిల్లోను భూమి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. అవసరమైతే రైతాంగం కోసం తమ పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు, నిరసన దీక్షలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ డెల్టా ప్రాంతానికి చెందిన వారని ఆయన హయంలో రాష్ట్రమంతా సుభిక్షంగా ఉందన్నారు. అభివృద్ధి పేరిట మాయ మాటలు చెబితే మళ్ళీ మళ్ళీ మోసపోవడానికి రైతులు సిద్ధంగా లేరని ఈ విషయాన్ని గమనంలో తీసుకొని ముందుగా రాజధాని రైతుల ప్లాట్లను అభివృద్ధి చేసి చూపించాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో ఒక్కొక్క రైతుకు ఎకరానికి కోటి రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేసీయోగా ప్రకటించాలని, గతంలో భూ సమీకరణ చట్టంలో పొందుపరిచిన విధంగా 1250 గజాల స్థలం కూడా ఇచ్చి రైతుల వద్ద నుండి భూములు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. రైతుల డిమాండ్ల కోసం ఎంతవరకైనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు వెల్లడించారు. ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావుబుధవారం విలేకరుల సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రజలు సరైన బుద్ధి చెప్తారన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ కబడ్డీ కబడ్డీ కోత పాడినట్టు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ప్రజలకు అనేక పథకాలు చెప్పి ఇప్పటివరకు సంవత్సరం కాలం పూర్తి చేసుకొని కూడా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు సంక్షేమ పథకాలు ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయడంలో విఫలం చెందారన్నారు. రాజధాని రైతుల మీద పెట్టిన కేసులను వెంటనే తీసివేసేందుకు సంబంధించిన జీవోను అమలులో తీసుకురావాలన్నారు.

## ఆగ్రోస్ సెంట్రల్ వర్క్ షాప్‌ను సందర్శించిన మాలేపాటి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామంలోని ఏపీ ఆగ్రోస్ సెంట్రల్ వర్క్ షాప్ ను బుధవారం సందర్శించిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు . ఈ కేంద్రంలో తయారయ్యేటువంటి వ్యవసాయ యాంత్రిక పరికరాలైన రోటోవేటర్లు, సీడ్ డ్రీల్స్, కల్టివేటర్స్, మల్చర్, రౌండ్ బేలర్స్, స్క్వేర్ బేలర్స్, షుగర్ కేన్ ట్రాన్స్ ప్లాంటర్, పాడీ ట్రాన్స్ ప్లాంటర్ వంటి అన్ని పరికరాలను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడి సిబ్బందితో మాట్లాడి ఆగ్రోస్ అభివృద్ధికి నిరంతరం పనిచేయాలని, పరికరాల నాణ్యత విషయంలో శ్రద్ధ వహించాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా వీరితోపాటు ఆగ్రో సంస్థ జనరల్ మేనేజర్ ఎం.సి రాజమోహన్ , గుంటూరు జిల్లా మేనేజర్ ఆర్.వి.వి నాగ మురళి తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీకి అభినందనలు తెలిపిన యరపతినేని



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) గా పూర్తిస్థాయి పదవి బాధ్యతలు స్వీకరించిన డీజీపీ "హరీష్ కుమార్ గుప్తా"ని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపికి ఆయన అభినందనలు తెలిపారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# నేడే తల్లికి వందనం నిధులు విడుదల..!

### కూటమి ప్రభుత్వ నిర్ణయం - మొదటి బటన్ నొక్కడమే ఆలస్యం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 12 కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కానుంది. ఈ సమయంలో సూపర్ సిక్స్‌లో ముఖ్యమైన తల్లికి వందనం అమలుకు నిర్ణయించింది. గతంలోనే ప్రభుత్వం పాఠశాలల రీ ఓపెన్ సమయంలో తల్లికి వందనం అమలు చేస్తామని హామీ ఇచ్చింది. సుదీర్ఘ కసరత్తు.. వివరాల సేకరణ తరువాత రేపు (గురువారం) ఈ పథకం కింద లబ్దిదారులకు నిధులు జమ చేయాలని నిర్ణయించింది. కొత్తగా ఇంటర్ చదివే విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది. కొత్తగా అడ్మిషన్లు పొందే వారి విషయంలోనూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**సీఎం.చంద్రబాబు నిర్ణయం**

సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీకి సిఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు (గురువారం) తల్లులకు కానుక గా తల్లికి వందనం ఇవ్వనుంది




ప్రభుత్వం రేపే తల్లికి వందనం నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. గతంలో ఇచ్చిన హామీ మేరకు పాఠశాలలు తిరిగి ప్రారంభం రోజునే ఈ నిధుల విడుదలకు నిర్ణయించారు. ఈ పథకం అమలు పైన ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు అమలు ద్వారా సమాధానం చెప్పాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఈ నిధుల విడుదల.. అమలు కు సంబంధించి తుది విధి విధానాలతో ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేయనుంది.

**నేడు నిధులు విడుదల**

తల్లికి వందనం అమల్లో భాగంగా 67 లక్షల మందికి పథకం నిధులు ప్రభుత్వం రేపు ఖాతాల్లో జమ చేయనుంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేని ఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయించారు. ఈ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇందు కోసం తల్లుల ఖాతాల్లో రూ 8745 కోట్లు రేపు ప్రభుత్వం జమ చేయనుంది. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు చేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. అదే విధంగా.. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే వారి తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నట్లు స్పష్టం చేసారు.

**ఏడాది పాలనలో**

ప్రభుత్వం ఈ పథకం రేపు విడుదల చేయటాన్ని ప్రతిష్మాత్మకంగా తీసుకుంది. ఆర్ధిక ఇబ్బందుల కారణంగా ఒక దశలో రెండు విడతలుగా ఈ పథకం అమలు పైన ఆలోచన చేసింది. అయితే, రాజకీయంగా విమర్శలకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతో ఒకే విడతలో హామీ ఇచ్చిన విధంగా అమలుకు నిర్ణయం తీసుకున్నారు. రేపు ప్రభుత్వం ఏడాది పాలన పూర్తవుతున్న వేళ ఉత్సవాల కు సిద్దం అవుతోంది. భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏడాది కాలంలో పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు తల్లికి వందనం అమలు అంశాలను ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. కాగా, తల్లికి వందనం విధి విధానాల జీవో విడుదల ద్వారా.. ఈ పతకం అమలు పైన మరింత స్పష్టత రానుంది.

# కాకుమాను - గుంటూరు రూట్‌లో బస్సులను పెంచండి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** బికె పాలెం నుండి జిల్లా కేంద్రం గుంటూరు నకు ఆర్టీసీ బస్సుల ట్రిప్పులు పెంచాలని గ్రామస్తులు కోరుచు న్నారు. ప్రస్తుతం బాపట్ల డిపో నుంచి గుంటూరు వేళ్ళుటకు తమ గ్రామానికి ఉదయం 6-40 గం లకు బస్సు సర్వీస్ కలదని ఆ తరువాత అసలు గుంటూరునకు బస్సులె లేవని అంటే గుంటూరు వేళ్లటానికి కేవలం ఒక్క ట్రిప్ మాత్రమే దిక్కు అని బీకే పాలెం గ్రామస్తులు వాపోతున్నారు. గుంటూరు నుండి తమ గ్రామానికి రావటానికికూడా మధ్యాహ్నము 2-15, రాత్రి 7-30 గం లకు రెండు ట్రిప్పులు మాత్రమే కలవని ఉదయం, సాయంత్రం వేళలలో గుంటూరు నుంచి తమ గ్రామానికి రావటానికి బస్సులు లేవని ఇందువలన గుంటూరు నకు రాకపోకలు కొనసాగించాలంటే చాలా ఇబ్బందులు పడుతునామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బాపట్లడిపో నుండి కాకుమాను, బీకేపాలెం, వట్టిచెరుకూరు మీదుగా గుంటూరునకు ప్రస్తుతం




తిరుగు చున్న బస్సును రెగ్యులర్ గా అన్ని ట్రిప్పులు పూర్తి సమ యం తమ బీకే పాలెం మీదుగా గుంటూరునకు నడపటంతో పాటుగా గుంటూరు-1 డిపో నుండి కూడా మరో బస్సు సర్వీస్ ను పూర్తి సమయం బీకే పాలెం మీదుగా బాపట్లకు నడపాలని

**బీకే పాలెం గ్రామస్తుల వేడుకోలు**

ఫలితంగా తమ గ్రామం నుంచి బాపట్ల, గుంటూరు ల మధ్య ప్రతి రోజు ఆరు ట్రిప్పులు నడుస్తూ ఉంటాయని,గుంటూరు నకు ప్రయాణం బాధలు తొలిగి ఫోతాయని బీకేపాలెం ప్రజలు తెలుపు తున్నారు. అంతేకాకుండా జమ్ములపాలెం, రేటూరు, అప్పపురం కాకుమాను, బీకేపాలెం, గ్రామాలవారికి డైరెక్ట్‌గా గుంటూరు నకు ప్రయానించే వీలు కలుగుతుదని అలానే లింగాంగుంటపాలెం, వల్లూరు, చినలిం గాయపాలెం తదితర గ్రామాలవారికి మండలకేంద్రం కాకుమాను తో పాటు డైరెక్ట్‌గా బాపట్ల ప్రయానించుటకు వీలగుతుందని తెలుపు తున్నారు. కాబట్టి ఆర్టీసీ ఉన్నతధికారులు స్పందించి బాపట్ల, గుంటూరు -1 డిపోల నుంచి తమ బీకే పాలెం మీదుగా రెండు జిల్లాల కేంద్రాలకు బస్సులు పెంచాలని కోరుతున్నారు.

# ఏడాదిలోనే అభివృద్ధి వసంతం - ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి వసంతం ఏడాది పూర్తయిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మంత్రి వారి వీధి, రైలు పేట, బొంగరాల బీడు ప్రాంతాలలో మేయర్ కోవెలమూడి నానితో కలిసి రూ.1.50 కోట్లతో సీసి రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కేవలం ఏడాది కాలంలోనే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు రూ.26 కోట్లతో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు, పైపు లైన్ల నిర్మాణం వంటి 102 పనులు పూర్తి చేశామని వెల్లడించారు. రూ.27 కోట్లతో 82 పనులు నిర్మాణ



దశలో ఉన్నాయని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రం విధ్వంసం గా మారిందని, కేవలం ఏడాది కాలంలోనే వికాసం వైపు పయనిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం లో జాబ్ మేళా ద్వారా 71 మందికి

- రూ.1.50 కోట్లతో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన
- విధ్వంసం నుంచి వికాసం వైపు పయనిస్తున్నాం

ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ఇదే కాకుండా నందివెలుగు బ్రిడ్జి, బీసీ బాలుర హాస్టల్ వంటి నిర్మాణాలు పట్టాలెక్కించామని వెల్లడించారు. ప్రతిరోజు వార్డుల పర్యటన సందర్భంగా శానిటేషన్ మంచినీటి సరఫరా వంటి సమస్యలను తెలుసుకుంటున్నామని వీటిని వెంటనే పరిష్కారానికి చాలా చూస్తామని ఎమ్మెల్యే నజీర్ తెలిపారు.